# పెన్ పవర్
తెలంగాణ రౌండప్

శనివారం | 19 ఏప్రిల్ 2025 | పేజీలు 8


- క్లాసులు మొదలైన తరువాతే చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పిన ఎంఇఓ..
- రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో..! కమర్షియల్ కార్యకలాపాలు..
- అనుమతుల్లేని నారాయణ హైస్కూల్ ఏసీ క్యాంపస్ పనులపై విద్యాధికారి నిర్లక్ష్యం..
- కార్పోరేట్ విద్యాసంస్థలకు.. కొమ్ముకాస్తున్న మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు..




- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో అవినీతి మయంగా అధికార యంత్రాంగం..
- అలంకార ప్రాయంగా మారిన.. అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులు..
- బౌరంపేట్ “నారాయణ హైస్కూల్” వ్యవహారంలో ఎంఇఓ నిర్లక్ష్య వైఖరి..
- అక్రమ నిర్మాణంలో కమర్షియల్ కార్యకలాపాలపై కమిషనర్ ఉదాసీనత..
- ప్రశ్నించినా నోరుమెదపని పట్టణ ప్రణాళిక అధికారి..! కమిషనర్ సైలెంట్..!
- తిలాపాపం తలాతలాపిడికెడుఅన్న చందంగా ముడుపులకే ప్రాధాన్యత..?

## పర్మిషన్‌లేని పాఠశాల అడ్మిషన్‌లకు..!

# తల్లితండ్రులదే బాధ్యత..!

### దుండిగల్ విద్యాధికారి కృష్ణ బాధ్యతా రహితంగా సమాధానం..

దుండిగల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..! విద్యాశాఖ అధికారి అలసత్వంతో..! విద్యార్థులను ప్రమాదంలో పెడుతున్నారు.. ఈ రెండు శాఖల అధికారులు లంచాలకు అలవాటుపడి బహిరంగంగానే సహకరించడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ అండ్ టౌన్‌ప్లానింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్ళినా..! సెటిల్మెంట్‌లు చేసుకుని చర్యలకు దూరంగా ఉంటుండగా..! అక్రమ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్న అనుమతుల్లేని నారాయణ హైస్కూల్‌కి, మేడ్చల్ జిల్లా డిఈఓ, దుండిగల్ విద్యాధికారి(ఎంఇఓ) చర్యలు తీసుకోకుండా మామూళ్ళతో సరిపెడుతున్నారని స్పష్టమవుతుంది.. అక్రమ అపార్ట్‌మెంట్‌పై వార్తలు వచ్చినా అక్రమార్కులను ప్రోత్సహిస్తున్న దుండిగల్ మున్సిపల్ అధికారులు.. అనుమతుల్లేని నారాయణ హైస్కూల్‌లో “అడ్మిషన్‌లకు” దుండిగల్ విద్యాధికారి కీలక పాత్రపోషిస్తున్నారు.. రెండు సార్లు నారాయణ స్కూల్ వద్దకు వెళ్ళి చర్యలు తీసుకుంటామని చెప్పిన దుండిగల్ విద్యాధికారి కృష్ణ ఇప్పుడు మాటమార్చి అడ్మిషన్‌లు తమకు సంబంధం లేదని, సమధానం చెప్పడం వెనుక..! భారీగా ముడుపులు ముట్టి ఉంటాయని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 18:




బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో అక్రమ నిర్మాణంలో.. అనుమతుల్లేని నారాయణ పాఠశాల.

విద్యాధికారి సందర్శనతో పనులు వేగవంతం.. నారాయణ విద్యాసంస్థ లోగో పెయింటింగ్ పూర్తి..

-2లో

- నిబంధనలు పాటించని అక్రమ రెసిడెన్షియల్ భవనంపై దుండిగల్ మున్సిపల్ అలసత్వం..
- పాఠశాలకు అనుమతులు లేవని చెబుతున్న దుండిగల్ విద్యాధికారి చర్యలకు జాప్యం..
- కార్పోరేట్ విద్యాసంస్థ నారాయణ యాజమాన్యానికి అండగా ఎంఇఓ..
- అక్రమ నిర్మాణ దారునికి అండగా దుండిగల్ కమిషనర్ అండ్ టౌన్‌ప్లానింగ్ అధికారి..
- మామూళ్ళ మత్తులో దుండిగల్ మున్సిపల్ అండ్ విద్యాశాఖ అధికారి..?
- విద్యార్థులను ప్రమాదంలో పెడుతున్న రెండు శాఖల అధికారులు..
- నారాయణ విద్యాసంస్థ లోగో పూర్తిచేశారని చెప్పగా, ఎంఇఓ హాస్యాస్పద సమాధానం..

## టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా

## జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ అభివృద్ధి కోసం నేర్చుకున్నానన్న రేవంత్ రెడ్డి
- భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తుని నిర్మించుదామని పిలుపు
- జపాన్ పర్యటనలో పలు దిగ్గజ కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం భేటీ




-3లో

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో...

## లేకపోతే నాలుక కోస్తాం

- చిల్లర రాజకీయాల కోసం కేటీఆర్ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారన్న ఐలయ్య
- ఎన్నిసార్లు హెచ్చరించినా కేటీఆర్ తీరు మారడం లేదని మండిపాటు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం

-4లో



# పర్మిషన్‌లేని పాఠశాల అడ్మిషన్‌లకు..! తల్లితండ్రులదే బాధ్యత..!



గత 2024 డిసెంబర్ నెలలో ఇలా కమర్షియల్ షెట్టర్‌లు.. ఫైల్‌ఫోటో..




అట్టహాసంగా నారాయణ హైస్కూల్ బోర్డు..



పెన్ పవర్ వార్తా కథనాలతో.. షెట్టర్‌లు తొలగించేందుకు ప్రహరీగోడ నిర్మాణం.. ఫైల్‌ఫోటో..

- **మొదటి పేజి తరువాయి**

తెలంగాణ రాష్ట్రం ఏ ముహుర్తాన ఆవిర్భవించిందో కానీ..! అవినీతి అధికారులకు పట్టంకట్టే విధంగా తయారైందని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. బడాబాబులకు, బలిసినోళ్ళకు, కార్పోరేట్ సంస్థలకు సహకరించడమే ధ్యేయంగా కొందరు అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారు.. మరోవైపు రోజుకో కేసునమోదు చేస్తున్న అవినీతి నిరోధక శాఖ అధికారుల చర్యలు కూడా కేవలం ఉనికిని చాటుకునే విధంగానే ఉంటున్నాయని ప్రజల్లో అసహనం మొదలైంది.. "తిమింగళాల"ను వదిలేసి "పిత్తపరకల"కు వలేస్తున్నారని స్పష్టమవుతుంది.. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్, రెవెన్యూ, విద్యాశాఖల పాత చట్టాల అమలు సంగతి దేవుడెరుగు..! రాష్ట్రం ఏర్పాటు అనంతరం అమలు చేసిన చట్టాలను అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నట్లు తేటతెల్లం చేస్తుంది.. దుండిగల్ మున్సిపల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో "టిజి–బిపాస్" చట్టానికి తూట్లు పడుతుండగా..! "మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని, దుండిగల్ విద్యాధికారి అలసత్వం పతాకస్థాయికి చేరుకుంది.. ఈ రెండు శాఖల అధికారుల నిర్లక్ష్యం అవినీతికి అద్దం పడుతుంది.. అక్రమ నిర్మాణ దారులతో మున్సిపల్ సెటిల్మెంట్‌లు..? అనుమతులు లేని కార్పోరేట్ విద్యాసంస్థలతో విద్యాశాఖ అధికారులు చేతులు కలిపి..! అనుమతుల్లేని కార్పోరేట్ విద్యాసంస్థ పాఠశాలకు అడ్మిషన్‌ల పేరుతో లక్షల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారు.. "టిజి–బిపాస్" నిబంధనలు పాటించని అక్రమ భవనంలో.. విద్యాశాఖ అనుమతి తీసుకోకుండానే, నారాయణ హైస్కూల్‌కి అడ్మిషన్‌లు తీసుకోవడం విశేషం..

మరోవైపు శరవేగంగా నారాయణ ఏసీ క్యాంపస్ పనుల నిర్వహణపై చర్యలు శూన్యం.. ఈ అక్రమ అడ్మిషన్‌లలో మేడ్చల్ జిల్లా విద్యాధికారులకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపణలు లేకపోలేదు.. అటు ప్రజలని, ఇటు విద్యార్థులను రిస్కులో పెడుతున్న మున్సిపల్, విద్యాశాఖ అధికారుల తీరుపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..

**రెసిడెన్షియల్ అనుమతుల అపార్ట్‌మెంట్.. విద్యాసంస్థ కమర్షియల్ కార్యకలాపాలకు అద్దెకిచ్చారు.. సింగిల్ ఎగ్జిట్ ఉన్న భవనంలో ప్రమాదకరంగా నారాయణ ఏసీ క్యాంపస్ పనులు..అక్రమంగా అడ్మిషన్‌లు, అధికారులకు వాటాలు..? మున్సిపల్ అండ్ విద్యాశాఖ చేతివాటానికి బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని బాస్కర్‌రెడ్డి అపార్ట్‌మెంట్ ఒక నిదర్శనం.. పైనుండి ప్రెజర్ ఉందంటున్న మున్సిపల్ కమిషనర్‌కి, టిజి-బిపాస్ చట్టం కంటే, పైనుండి వచ్చే ప్రెజర్స్‌నే పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోకుండా జాగ్రత్త వహిస్తున్న మున్సిపల్ అధికారులు.. బిల్డర్ రాజారెడ్డి ఫోన్‌కాల్‌తో, శాశ్వతంగా చర్యలకు స్వస్తి పలికినట్లు స్పష్టమవుతుంది..**

**ఏదిఏమైనప్పటికీ బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని అక్రమ కట్టడానికి మున్సిపల్ అధికారులకు..! అదే అక్రమ కట్టడంలో పర్మిషన్ లేకుండా నారాయణ హైస్కూల్‌కి, విద్యాశాఖ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ముట్టాయని, చర్యల్లేని వారి విధులతో స్పష్టమవుతుంది.. మరోవైపు దుండిగల్ విద్యాధికారి అక్రమ పాఠశాల సందర్శన సమయంలో బిల్డింగ్‌పై "నారాయణ సంస్థ లోగో పెయింట్ ప్రారంభ దశలో ఉండగా.. ఎంఇఓ పరిశీలించిన తర్వాత లోగోను పూర్తిచేశారు.. అదే విషయాన్ని దుండిగల్ ఎంఇఓ కృష్ణతో పెన్ పవర్ ప్రతినిధి ప్రస్తావించగా..! ముడుపులు తీసుకున్నట్లు వ్యవహరిస్తూ..! ఎంఇఓ పొంతనలేని సమాధానం చెప్పడం గమనార్హం..**

## దుండిగల్ ఎంఇఓ హాస్యాస్పద సమాధానం..

అక్రమ నిర్మాణంలో అనుమతుల్లేని నారాయణ పాఠశాల నిర్వహణపై, దుండిగల్ విద్యాధికారి కృష్ణ హాస్యాస్పద సమాధానం.. సంబంధిత విద్యాధికారికి అవగాహన లేకపోగా.. ప్రశ్నించిన విలేఖరులను తప్పుదోవ పట్టించే విధంగా సమాధానం చెప్పడం విశేషం.. కార్పోరేట్ విద్యాసంస్థ నారాయణ హైస్కూల్‌కి అనుమతులు లేవని, తను బాధ్యతలు చేపట్టిన నాటినుండి, సుమారు ఏడాది నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పిన దుండిగల్ ఎంఇఓ కృష్ణ.. బోర్డు తీసేయ్, స్కూల్ మూసేయాలని నారాయణ పాఠశాల నిర్వహకులను హెచ్చరించినట్లు "పెన్ పవర్" ప్రతినిధితో తెలిపిన ఎంఇఓ..! తాజాగా అడ్మిషన్‌ల బాధ్యత తల్లిదండ్రులదేనని హాస్యాస్పద సమాధానం చెప్పడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. విద్యాశాఖ అధికారులకు కార్పోరేట్ విద్యాసంస్థ నుండి కార్యం సిద్ధించినట్లు వ్యవహరిస్తున్నారు.. అక్రమ అడ్మిషన్‌ల విషయంలో తల్లిదండ్రులదే బాధ్యత అంటూ చెబుతూనే..! బోర్డు తొలగించడం, తరగతులు నిర్వహించకుండ చూడటం వరకే తమ బాధ్యత అని దుండిగల్ విద్యాధికారి చెప్పడం విశేషం..

## అక్రమ భవనంపై చర్యలేవి కమిషనర్ సారూ..?

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని రెసిడెన్షియల్ అనుమతులతో నిర్మించిన బాస్కర్‌రెడ్డికి చెందిన, అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ కార్యకలాపాలు ఎలా సాధ్యం..! అదే అపార్ట్‌మెంట్‌లో జీవో నెంబర్ 168 ను అతిక్రమించి సెట్‌బ్యాకుల్లో వాచ్‌మెన్ రూము నిర్మాణంపై మున్సిపల్ అధికారుల వాటా ఎంత..? వార్తలు వస్తే చర్యలు తీసుకోకుండా పైనుండి ప్రెజర్ ఉందని చర్యలకు దూరం ఉండటంలో ఆంతర్యం..? టిజి-బిపాస్ చట్టాన్ని అమలు చేస్తున్నారా..? నిర్వీర్యం చేస్తున్నారా..? అక్రమ నిర్మాణ దారులకు సహకరించడమే మున్సిపల్ అధికారుల పారదర్శకత విధులా..? అధికారుల వసూళ్ళకు అడ్డాగా మారిన దుండిగల్ మున్సిపల్ కార్యాలయంపై..! మేడ్చం మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ నిర్లక్ష్యం దేనికి సంకేతం..? అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నట్టా..?




సెట్‌బ్యాకులు ఆక్రమించి, సెల్లార్‌కి దారి, వాచ్‌మెన్ రూము నిర్మాణం..



సెట్‌బ్యాకులు ఆక్రమించి నిర్మాణాలు.. అధికారుల చర్యలు నిల్..



వాచ్‌మెన్ కారును చిత్రీకరిస్తుండగా దాడిచేస్తున్న వారాల అజయ్.. సీసీటివి ఫుటేజ్‌లో దృశ్యం..



FIRST INFORMATION REPORT

నిందితులపై దుండిగల్ పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు..



తాగుబోతుల దాడిలో గాయపడిన వాచ్‌మెన్ దిలిప్ ఆసుపత్రిలో చికిత్స..

# విల్లాల్లోకి చొరబడి.. తాగుబోతుల అరాచకం..

- బహుదూర్‌పల్లి శ్రీరామఅయోధ్య విల్లాల్లో తెల్లవారు జామున హల్ చల్..
- గంజాయిలాంటి మత్తును సేవించి దాడికి పాల్పడి ఉంటారని బాదితుల అనుమానం.

- విల్లాల్లో పార్కింగ్ చేసిన కారును డీకొట్టడంతో అద్దాలు ధ్వంసం..
- అడ్డొచ్చిన వాచ్‌మెన్‌ని చితకబాదినట్టు దుండిగల్ పియస్‌లో బాధితుల ఫిర్యాదు..
- ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పలు సెక్షన్‌ల కింద కేసునమోదు..
- 126, 281, 115(2), 351(2), 292, రెడ్‌విత్ 3(5)బిఎన్‌ఎస్ సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్..
- మన్నె గణేష్, వారాల అజయ్‌తో పాటు మరో ముగ్గురిపై కేసునమోదు..
- సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసునమోదు చేసినట్లు తెలిపిన ఇన్‌స్పెక్టర్ సతీష్..

**దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 18:** ఖరీదైన విల్లాలు కొనుగోలు చేసి,నివంచే విల్లావాసులకు కూడా భద్రత లేకుండా పోతోంది.. రాత్రంతా మద్యం సేవించిన తాగుబోతులు, తాగిన మైకంలో వీరంగం సృష్టించి విల్లాల వాసులను భయభ్రాంతులకు గురిచేశారు..! ఆడమగా తేడాలేకుండా అసభ్యకర పదజాలంతో విల్లాల వాసులను దూషించడమే గాక, కారు అద్దాలు ధ్వంసం చేస్తుండగా..! బాధ్యతగా తన విధి నిర్వహణలో భాగంగా సెల్‌ఫోన్‌తో చిత్రీకరిస్తున్న వాచ్‌మెన్‌పై విచక్షణా రహితంగా దాడిచేసిన నిందితులపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బాధితుడు దిలిప్ భార్య పూలభాయ్ ఫిర్యాదు చేశారు.. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహుదూర్‌పల్లి గ్రామంలో శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి తెల్లవారు జామున సుమారు 5 గంటల ప్రాంతంలో చొరబడిన తాగుబోతులు హల్ చల్ చేశారని విల్లాల వాసులు వాపోయారు.. సూరారం గ్రామానికి చెందిన మన్నె గణేష్, వారాల అజయ్ అలియాస్ లాలుతో పాటు మరో ముగ్గురు నింధితులపై, సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసునమోదు చేసినట్లు దుండిగల్ సిఐ సతీష్ తెలిపారు.. నిందితులపై పలు సెక్షన్‌లు 126, 281, 115(2), 351(2), 292, రెడ్‌విత్ 3(5) బిఎన్‌ఎస్ సెక్షన్‌ల కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు..



## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాచ్‌మెన్ దిలిప్..

శ్రీరామ అయోధ్య విల్లాల్లో తాగుబోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన వాచ్‌మెన్ దిలిప్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు విల్లాల వాసులు తెలిపారు.. తమ విల్లాలకు కాపాలగా ఉన్న సెక్యూరిటీ గార్డును చితకబాది, ఇష్టాను సారంగా పిడి గుద్దులు గుద్ది కాళ్లతో తన్ని గాయపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలని బాదితులు పోలీసులను వేడుకున్నారు. మహిళలు, కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు.. విల్లావాసులకు కూడా రక్షణ లేకుండా పోయిందని, నిందితులు డ్రగ్స్, గంజాయి సేవించి హల్ చల్ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. నిందితులను ఆకోణంలోనూ విచారించి మాదకద్రవ్యాల పరీక్షలు చేయించాలని బాధితులు పోలీసులను కోరారు.. నిందితులు వాచ్‌మెన్‌పై విచక్షణా రహితంగా వ్యవహరించిన తీరు, మాదకద్రవ్యాలు తీసుకున్నట్లు అనుమానాలు ఉన్నాయని, విల్లాల వాసులు ఆరోపించారు.. నేపాల్‌కు చెందిన సెక్యూరిటీ గార్డ్ అసోసియేషన్ సభ్యులు పోలీసులను న్యాయం చేయాలంటూ వేడుకున్నారు.

# టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన టోక్యోలో నిర్వహించిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో

పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు.

# క్రీస్తు ప్రేమను చాటిన యూత్..

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్ నగర్‌లో ర్యాలీ..






**బాలానగర్, పెన్ పవర్, ఏప్రిల్ 18** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సనత్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు, ర్యాలీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రాస్ ర్యాలీ ఆ ప్రాంత ప్రజల దృష్టిని ఆకర్షించింది. క్రాస్ ర్యాలీకి ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ ప్రార్థనలతో శుభారంభం చేశారు. గుడ్ ఫ్రైడే అనేది క్రీస్తు ప్రభువు మానవాళి కోసం శిలువపై త్యాగం చేసిన పవిత్ర దినంగా పరిగణించబడుతుందని అన్నారు.. ఈ సందర్భంగా క్రైస్తవులు క్రీస్తు శ్రమలు, బాధలు, దయ, కరుణను స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు.

పాస్టర్ రేవ్. శ్రీనివాస్ మాట్లాడుతూ "యేసు ప్రభువు మానవాళి రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన చూపిన ప్రేమ, క్షమ, కరుణ, కృపలను మన జీవన విధానంలో అనుసరించాల్సిన అవసరం ఉందని సందేశం ఇచ్చారు. ఈ ర్యాలీ క్రైస్తవుల ఐక్యతను, నిస్వార్థ ప్రేమను చాటిచెప్పిన వేదికగా నిలిచింది. క్రాస్ ర్యాలీ ఎమ్.బి. ఇమ్మాను యేల్ చర్చ్ నుంచి ప్రారంభమై, సనత్ నగర్ పురవీ ధులపై ప్రదర్శనగా సాగింది. మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యు నైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని క్రైస్తవ నాయకులు పాస్టర్ కె.జె. క్లెమెంట్, ఎం. గెర్షన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజ్ గోపాల్, కె.సి. నిస్సి జోష్వా, కె. సనీల్, బిజి విలియం తదితరులు పర్యవేక్షించా రు. ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి శాంతి, ప్రేమ, సహన మార్గాన్ని సూచిస్తూ, మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్తాయని విశ్వాసులు పేర్కొన్నారు

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో...

# లేకపోతే నాలుక కోస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ 15 నెలల పాలనలో సంక్షేమ పథకాలు, సోనియాగాంధీ ఇచ్చిన అభయ హస్తం, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంటే... కేటీఆర్ ఓర్చుకోలేక చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాల కోసం సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నోరు అదుపులో పెట్టుకో బిడ్డా... లేకపోతే నాలుక కోస్తాం అని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకోమని ఎన్నిసార్లు హెచ్చరించినా నీ తీరు మారడం లేదని ఐలయ్య అన్నారు. పదేళ్ల పాటు తెలంగాణను పందికొక్కుల్లా దోచుకున్నారని... పింక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు తమకు చందాలు ఇస్తామంటున్నారంటూ కేటీఆర్ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదని అన్నారు. ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని చెప్పారు.

## హైదరాబాద్ కోకాపేటలో సుడిగాలి బీభత్సం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోన ఉన్నట్టుండి వాతావరణం మారిపోయింది. పలు చోట్ల ఈదురుగాలులు, వడగండ్ల వాన బీభత్సం సృష్టిస్తున్నాయి. గాలి దుమారానికి చెట్లు విరిగి పడ్డాయి. పలు చోట్ల కరెంటు స్థంబాలు పడిపోయాయి. రోడ్లపై చెత్తాచెదారం నిండిపోయాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , అమీర్ పేట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడుతోంది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, నార్సింగ్ మున్సిపాలిటీ కోకాపేట్ వద్ద ఈదురుగాలితో కూడిన వర్షం పడుతోంది. భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆఫీసుల నుంచి ఇండ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.

శంషాబాద్ లో భారీగా కురుస్తున్న వర్షం ఈదురు గాలులతో కూడిన వర్షం మండలంలో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు భారీ వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం ఉక్కపోతదో ఇబ్బందులు పడుతున్నారు.పాత బస్తీ లోని పలు ప్రాంతాల్లో గాలి తో కూడిన భారీ వర్షం. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది..

# యూపీఐ యూజర్లకు షాక్.. త్వరలో చెల్లింపులపై జీఎస్టీ, ఎంత దాటితే..?

హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో డీమానిటైజేషన్ తర్వాత ప్రజలకు యూపీఐ సేవలను ఫిన్ టెక్ కంపెనీలు చేరువ చేశాయి. ఈ క్రమంలో మారుమూల పల్లెలకు సైతం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ వ్యాప్తి చెందింది. ఇదంతా సాధ్యం కావటానికి ఒక్కటే కారణం యూపీఐ చెల్లింపుల మీద ఎలాంటి ఛార్జీలు, అదనపు ఖర్చులు లేకపోవటమే. ఎందుకంటే భౌతికంగా డబ్బు వాడినప్పుడు కూడా ప్రజలకు ఇదే వెసులుబాటు ఉండేది కాబట్టి. అయితే త్వరలోనే భారత ప్రభుత్వం రూ.2వేలు పైబడి చేసే ట్రాన్సాక్షన్లకు 18 శాతం చొప్పున జీఎస్టీని వసూలు చేయాలని ప్రపోజల్ ఉంది. ప్రజల జీవితంలో యూపీఐ వినియోగం సాధారణ చర్యగా మారిపోయిన తరుణంలో పన్ను ఆదాయాన్ని పెంచుకునేందుకు దీనిని ఒక పెద్ద మార్గంగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందనే వార్తలు వస్తున్నాయి. చాలా మంది ప్రజలు దీనిపై ఆగ్రహంగా ఉండగా.. ఇది అమలులోకి వస్తే సాధారణ వినియోగదారుల నుంచి చిన్న వ్యాపారుల వరకు అందరిపై అదనపు భారాన్ని కలిగిస్తుందనే ఆందోళనలు పెరిగిపోతున్నాయి. పరిశీలనలో ఉన్న ప్రపోజల్ ప్రకారం ఏకకాలంలో రూ.2వేల కంటే ఎక్కువ విలువైన ట్రాన్సాక్షన్ల మీద 18 శాతం జీఎస్టీని ప్రభుత్వం వసూలు చేయాలని ప్లాన్ చేసుతున్నట్లు సమాచారం. ఈ చర్యతో డిజిటల్ చెల్లింపులను మరింతగా నియంత్రిత ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావాలని ప్రభుత్వం చూడటమే. ఒకవేళ




ఇదే అమలులోకి వస్తే ప్రజలు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నుంచి తప్పుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటి వరకు దీనిని ప్రభుత్వం, ఫిన్ టెక్ కంపెనీలు ఉచితంగా అందుబాటులో ఉన్న యూజర్ ఫ్రెండ్లీ సేవలుగా చూపటంతో సాధించిన సక్సెస్ తలకిందులు కావొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా జీఎస్టీ రేటు ప్రకటిస్తే చిన్న వ్యాపారవేత్తలు ప్రభావితం కావొచ్చని తెలుస్తోంది. వారు వ్యాపారంలో వచ్చే పెద్ద చెల్లింపు ట్రాన్సాక్షన్ల కారణంగా జీఎస్టీ కింద సమోదు కావాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఇది వారికి జీఎస్టీ కంప్లయన్స్ విషయంలో ఖర్చులను పెంచుతూ కొత్త భారాన్ని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది చిన్న వ్యాపారులు అస్సలు సాధ్యం కాని అంశం. అందువల్ల వారు డిజిటల్ చెల్లింపులను తిరస్కరించవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే మార్కెట్లో చాలా మంది చిన్న వ్యాపారులు క్రెడిట్ కార్డు చెల్లింపుల సమయంలో తమపై పడే 1 నుంచి 2 శాతం ఛార్జీలను తమ కస్టమర్ల వద్ద నుంచే వసూలు చేస్తున్నారు. దీనినే మర్చంట్ డిస్కౌంట్ రేటుగా పిలుస్తుంటారు. వాస్తవానికి వీటిని కొనుగోలుదారుల నుంచి వసూలు చేయకూడదు. వీటిని వ్యాపారులే భరించాల్సి ఉంటుంది. అందుకే చిన్న వ్యాపారుల వద్ద ప్రజలు క్రెడిట్ కార్డులను ఎక్కువగా వినియోగించటానికి ఇష్టపడరు. ప్రస్తుతం ప్రపోజల్ లో ఉన్న జీఎస్టీ రేటు యూపీఐ చెల్లింపుల మీద నిజంగానే అమలు చేస్తే చిన్న వ్యాపారులు చేసేది లేక పైన మార్గాన్నే ఎంచుకునే ప్రమాదం ఉంది. ఇది మార్కెట్లో డిజిటల్ చెల్లింపులను ప్రవేశపెట్టిన కేంద్ర లక్ష్యాలను కొంత కాలంలోనే దెబ్బతీసే ప్రమాదం ఉండటంతో పాటు భౌతిక కరెన్సీ నోట్లకు డిమాండ్ భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. ఇది రిజర్వు బ్యాంకుపై అదనపు భారాన్ని కలిగిస్తుంది.

## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు వచ్చేసరికి 10 మంది ఎలా పెరిగారు?: రాకేశ్ రెడ్డి

- పరీక్షలకుసంబంధించి హైకోర్టు తీర్పు టీజీపీఎస్సీకి చెంపపెట్టు అన్న రాకేశ్ రెడ్డి
- ధర్మానిదే అంతిమ విజయమని హైకోర్టు తీర్పుతో వెల్లడైందని వ్యాఖ్య
- హైకోర్టు తీర్పు పోరాడిన అభ్యర్థుల విజయమన్న రాకేశ్ రెడ్డి




హైదరాబాద్ పెన్ పవర్: గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో 10 మంది అభ్యర్థులు ఎలా పెరిగారని బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ పరీక్షలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు టీజీపీఎస్సీకి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. ధర్మానిదే అంతిమ విజయమని హైకోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని ఆయన అన్నారు. హైకోర్టు తీర్పు... పోరాడిన అభ్యర్థుల విజయమని, వారికి అండగా నిలిచిన బీఆర్ఎస్‌కు నైతిక విజయమని పేర్కొన్నారు. మెయిన్స్‌కు 21,075 మంది హాజరు కాగా, ఫలితాలు ప్రకటించే సమయానికి 21,085 మంది అభ్యర్థులు ఉన్నారని, ఈ అభ్యర్థుల సంఖ్య ఎలా పెరిగిందో చెప్పాలని నిలదీశారు. ఇది సైబర్ నేరమా అని రాకేశ్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. లేక, ఒక పద్ధతి ప్రకారం మార్కులు వేసినట్లు కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 21 ఉల్లంఘనలు జరిగాయని ఆరోపించారు. దీనిపై న్యాయ విచారణ లేదా సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ సిటీలో క్యుములో నింబస్ మేఘాలు.. ఈ ప్రాంతాల్లో కుండపోత వర్షం

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ సిటీపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. 2025, ఏప్రిల్ 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. హైదరాబాద్ సిటీపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లు మారిపోయింది వెదర్. హైదరాబాద్ సిటీలోని ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట ఏరియాల్లో గాలి దుమారంతో వడగండ్లు పడ్డాయి. దీంతో రాజ్ భవన్ ఏరియాలో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలిపోవటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. ఇక బషీర్ బాగ్, హిమాయత్ నగర్, నారాయణగూడ, అబిడ్స్, కోఠి, సైఫాబాద్, మలక్ పేట, సైదాబాద్, చాదర్ ఘాట్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్, నాగోల్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది.సికింద్రాబాద్ ఏరియాలోనూ వర్షం బీభత్సం చేసింది. బేగంపేట.. రాణిగంజ్.. ప్యారడైజ్..ప్యాట్నీ..మారేడ్ పల్లి..సీతాఫల్ మండి.. మోండా మార్కెట్.. రెజిమెంటల్ బజార్..బోయిన్ పల్లి తోపాటు తదితర ప్రాంతాల్లో ఈదురు గాలితో వర్షం పడుతుంది. గాలి వానకు చెట్లు విరిగిపడుతున్నాయి..రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్లు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డి దమ్ముంటే రాజీనామా చేయాలి: మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్

- మంత్రి పదవి రాకుంటే రాజీనామా చేస్తానని గాలిమాటలు చెప్పడం కాదన్న కిషన్ రెడ్డి
- రంగారెడ్డికి పదవి ధ్యాస తప్ప అభివృద్ధి ఆలోచన లేదని వ్యాఖ్య
- నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి తీసుకు రాలేదన్న కిషన్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:మంత్రి పదవి రాకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చెబుతున్నారని, అయితే గాలి మాటలు మాని దమ్ముంటే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రంగారెడ్డికి మంత్రి పదవిపైనే ధ్యాస ఉందని, ప్రజలు, నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆయనకు ఆలోచన లేదని విమర్శించారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సీకే కన్వెన్షన్ హాలులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రి పదవి కోసం ఏడాదిన్నరగా ఢిల్లీ పెద్దల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు ఆయనకు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప కాంగ్రెస్ వచ్చాక చేసింది ఏమీ లేదని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేని మల్‌రెడ్డి రంగారెడ్డి లాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం నియోజకవర్గ ప్రజల దురదృష్టమని అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి అభివృద్ధిని పక్కన పెట్టి ఢిల్లీ చుట్టూ, గాంధీ భవన్ చుట్టూ తిరుగుతున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలనే కనీస ఆలోచన కూడా ఆయనకు లేదని అన్నారు.

## అలర్ట్.. మరో 2 గంటలు భారీ వర్షం..

### వాతావరణ శాఖ హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఈదురు గాలులు, వడగండ్ల వానలు పడుతున్నాయి. మరో రెండు గంటల పాటు (ఏప్రిల్ 18న రాత్రి8 గంటల 30 నిమిషాల వరకు )నగరంలోని పలు చోట్ల భారీ వర్షం పడుతుందని వాతవరణ శాఖ హెచ్చరించింది. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. పంజాగుట్ట,జూబ్లీహిల్స్,బంజారాహిల్స్,అమీర్ పేట,బోరబండ, సనత్ నగర్, కూకట్ పల్లి,లింగంపల్లి, హైటెక్ సిటీ,కొండాపూర్,గచ్చిబౌలి, ఫిలింనగర్,కోకాపేట్, మణికొండ, లక్డీకపూల్,రాజేంద్రనగర్, మెహదీపట్నం ఒక్కసారిగా మారిన వాతావరణం తో భారీగా గాలి వాన కురుస్తుంది..ప్రకృతి విలయం చేస్తుందన్న రీతిలో గాలితో కూడిన వర్షం పడుతుంది..బేగంపేట, రాణిగంజ్,ప్యారడేజ్,ప్యాట్నీ, మారేడ్ పల్లి,సీతాఫల్ మండి,మోండా మార్కెట్,రెజిమెంటల్ బజార్, బోయిన్ పల్లి తోపాటు తదితర ప్రాంతాల్లో భారీ ఈదురు గాలితో కుడి వర్షం పడుతుంది. భారీగా కురుస్తున్న గాలి వానకు చెట్లు విరిగిపడుతున్నాయి. రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించిన

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** పాత బస్టాండ్ వద్ద అందాజ 60 సంవత్సరాలు పైబడిన దుద్దెడ గ్రామానికి చెందిన వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా ఒక ద్విచక్ర వాహనదారుడు టక్కరు ఇవ్వగా అతను సొమ్మసిల్లి రోడ్డు పైన పడిపోగా వెంటనే అక్కడ ట్రాఫిక్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు రాజేష్, కమలాకర్ వెంటనే మోటార్ సైకిల్ అతనిని పట్టుకొని వెంట అంబులెన్స్ కు ఫోన్ చేసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ లో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తిని సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు అప్పగించడం జరిగింది. రోడ్డు ప్రమాదం జరిగి పడిపోయిన వ్యక్తిని గమనించి మానవత్వాన్ని చాటి ఇరువురు కానిస్టేబుళ్లు వెంటనే అతని వద్దకు వెళ్లి పైకి లేపి నీళ్లు తాగిపించి 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి వారి బంధువులకు సమాచారం అందించారు. ఇరువురు కానిస్టేబుల్ చేసిన సేవలను గుర్తించిన ప్రజలు అభినందించారు.

# మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఈడీ విచారణ పేరుతో మోదీ సర్కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దానికి నిరసనగా రామంతపూర్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ నెహ్రూ ఫ్యామిలీపై ఈర్ష్య పెంచుకొని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు.రాజ్యాంగ నిర్మాణంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర కీలకం అలాంటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీపై,నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తూ,తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేయడం మోదీ ప్రభుత్వానికి తగదు.కాబట్టి ఇలాంటి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.

# కారులో పిల్లల్ని వదిలేసిన పెద్దలు

# కాపాడేసిన శ్రీనివాసుడు

**హైదరాబాద్ పెన్ పవర్:**
కష్టాల్లో ఉన్నప్పుడు దేవుడే ఏదో ఓ రూపంలో వచ్చి ఆదుకుంటాడని భక్తుల నమ్మకం. ఆ కుటుంబానికి టాక్సీడ్రైవర్ల రూపంలో దేవుడు సాయం చేశాడు. తమ కంటి పాపలు ఆరిపోకుండా.. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న పిల్లలు దూరం కాకుండా కాపాడాడు. తిరుమల వరాహస్వామి అతిథిగృహం వద్ద భక్తులు కార్లు పార్క్ చేస్తూ ఉంటారు. అలాగే ఉదయం కూడా కార్లు పార్క్ చేసి ఉన్నాయి. టాక్సీ డ్రైవర్లు కూడా అక్కడే పార్క్ చేస్తూ ఉంటారు. ఇలా డ్రైవర్లు అందరూ అక్కడే ఉన్న సమయంలో ఓ కారులో నుంచి అరుపులు వినిపించాయి. వెళ్లి చూస్తే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి ఊపిరి ఆడని పరిస్థితి ఉంది. వెంటనే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి కారు అద్దాలను పగులగొట్టి పిల్లలను కాపాడారు.నిజానికి పిల్లలను కార్ల వద్ద వదిలేయడం చాలా ప్రమాదం. ఆడుకుంటూ లోపలికి వెళ్లి డోర్లు వేసుకుంటే.. వారికి ఊపిరి ఆడదు. చనిపోతూంటారు. ఈ వారంలోనే వికారాబాద్‌లో ఇద్దరు చిన్న పిల్లలు ఇలా చనిపోయారు. ఎవరూ పట్టించుకోకపోతే ఆ పిల్లల పరిస్థితి కూడా అలాగే అయి ఉండేదని ఊహించుకుంటే.. ఒళ్లు జలదరించడం ఖాయం. ఈ పిల్లల తల్లిదండ్రులు నడక మార్గం ద్వారా తిరుమలకు వచ్చేందుకు కిందకు వెళ్లారు. కుటుంబసభ్యులు అందరూ కలిసి కొండపైకి వచ్చారు. తల్లిదండ్రులు మొక్కు ప్రకారం నడుచుకుంటూ రావాలని కిందకు వెళ్లారు. పిల్లలు నడవలేరు కాబట్టి వారిని పైనే ఉంచారు. వారిని చూసుకోమని.. వారి పెదనాన్న గంగయ్యకు చెప్పారు. పిల్లలతో పాటు గంగయ్య కూడా ఉన్నారు. అయితే గంగయ్య.. పిల్లలను కారులో పెట్టి .. తాను పక్కకు వెళ్లిపోయారు. పిల్లల్ని అలా కారులో ఉంచి అలా వెళ్లిపోతే ప్రమాదమని గంగయ్యకు కూడా అవగాహన లేదు. తన చేతులతో తాను పిల్లలను ప్రమాదంలోకి నెట్టానని ఊహించలేకపోయాడు. అయితే టాక్సీ డ్రైవర్లు సమయానికి అక్కడ ఉండి కనిపెట్టడంతో పెనుముప్పు తప్పింది. కారు అద్దాలను పగులగొట్టి పిల్లలను కాపాడిన వెంటనే పోలీసులు.. ఆశ్వనీ ఆస్పత్రికి తరలించారు. వారికి పరీక్షలు చేసి మెరుగ్గా ఉన్నట్లుగా గుర్తించారు. చిన్నారులను నిర్లక్ష్యంగా వదిలివెళ్లిన చిన్నారుల పెద్దనాన్నపై పోలీసులకు ట్రాఫిక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. నడక మార్గం నుంచి వచ్చిన తల్లిదండ్రులకు పిల్లలకు అప్పగించారు. తిరుమలలో పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి.. వాహనాల్లో ఎవరినీ వదిలి పెట్టవద్దని పోలీసులు చెబుతున్నారు. తిరుమలలో భద్రతా సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. అయితే తిరుమలలో భక్తులు ఎప్పటికప్పుడు వస్తూ, పోతూ ఉంటారు. దీని వల్ల ప్రతీ సారి అందరికీ ఆ ప్రాంతం కొత్తగానే ఉంటుంది. అందుకే పిల్లలతో వచ్చే పెద్దలు జాగ్రత్తగా ఉండాలని చెబుతూంటారు.

# ప్రధానమంత్రిజీ... మీరు జరా చూడండి

**హైదరాబాద్ పెన్ పవర్:**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా అడుగులు వేస్తోంది. రీసెంట్ ప్రెస్ మీట్ లో కేంద్రం జోక్యం చేసుకోవాలంటూ డిమాండ్ చేసిన కేటీఆర్ లేటెస్ట్ గా ప్రధాని మోదీని ట్యాగ్ చేస్తూ కీలక ట్వీట్ చేశారు. %ఎజఖ% భూవివాదంలో కలుగ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధానిగా తన చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన సమయం ఇది అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలిలో జరిగిన విధ్వంసం విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు కేటీఆర్. రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసం పైన ప్రధాని మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే....”కంచ గచ్చిబౌలి అంశం కేవలం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 10వేలకోట్ల ఆర్థిక మోసం. ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సిబిఐ ఆర్బిఐ సెబి, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ సంస్థలకు ఆధారాలతో సహా కాంగ్రెస్ చేసిన పదివేల కోట్ల ఆర్థిక మోసం గురించి తెలియజేశాం. సుప్రీంకోర్టు పంపించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కూడా ఈ అంశంలో ఆర్థిక అవకతవకలు జరిగిన అంశాన్ని నిర్ధారించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల విభాగాల స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. నగరాలు వేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత

ప్రాధాన్యత కలిగిన అంశం...అయితే నిస్సిగ్గుగా , అక్రమంగా వ్యవస్థలను మోసం చేసి పర్యావరణాన్ని విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు కేటీఆర్.ఈ అంశంలో బీజేపీ ఎంపీ ఒకరు కూడా పాలుపంచుకున్నారని ఆ పేరును త్వరలోనే బయటపెడతామని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు స్పందించకపోతే బీజేపీ చిత్తశుద్ధి లేదని ప్రజలు భావిస్తారని అన్నారు కేటీఆర్. ఈ అంశంపై బీఆర్ఎస్ న్యాయపోరాటం కొనసాగిస్తుందని అవసరం అయితే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన తమకు లేదన్న కేటీఆర్..అవసరం అయితే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారంటూ..బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. అవసరం అయితే ప్రజలు చందాలు ఇచ్చి మరీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడతారు..కానీ రేవంత్ రెడ్డి ఐదేళ్లపాటూ సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నా అన్నారు. అలా అయితేనే ఇంకో 20 ఏళ్ల వరకూ ప్రజలెవ్వరూ కాంగ్రెస్ వైపు చూడకుండా,ఓటేయకుండా ఉంటారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచనే తమకు లేదన్నారు కేటీఆర్. ముఖ్యమంత్రి రేవంత్ కి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి వస్తే జనం అభిప్రాయం ఏంటో అర్థమవుతుందన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని ఆరోపించిన కేటీఆర్..ఇష్టానుసారం కేసులు నమోదు చేస్తే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రీ ట్వీట్ చేసినా కూడా కేసులు పెట్టడం దుర్మార్గం కాక మరేంటని క్వశ్చన్ చేశారు. పోలీసులు తమ బాధ్యతలు మరిచి రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తే ఊచలు లెక్కెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు కేటీఆర్. తెలంగాలో ఉన్న వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు...రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారని..ప్రభుత్వాన్ని కూల్చేయాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో ప్రభాకర్ మాట మార్చారు..ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన తమకు లేదన్నారు.

# బేగంపేటలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ఘనంగా భూమి పూజ



**హైదరాబాద్ పెన్ పవర్:**రామగిరి మండలం బేగంపేటలోని ప్రధాన చౌరస్తాలో మాజీ శాసనసభాపతి దివంగత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారక బస్సు షెల్టర్ కు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కట్టడాలను కూల్చివేసి గ్రామ ప్రజలకు నిలువ నీడ లేకుండా చేశారనీ అయితే పడగొడితే నిలబెడతామని కూల్చేస్తే పునర్నిర్మిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో వాడవాడలా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొన్ని రోజుల క్రితం బస్టాండ్ స్థలంలోనే మంత్రి శ్రీధర్ బాబు నూతన బోరు వేయించారని దాసరి శివ గుర్తు చేశారు. కార్యక్రమంలో బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ రామగిరి మండల నాయకులు బర్ల శ్రీనివాస్ ముస్త్రాల శ్రీనివాస్ కాటం సత్యం అవినాష్ గౌడ్ అనవేన రాయమల్లు మాతంగి కుమార్ బొంతల రవి జట్టవేన రంజిత్ శ్రీమంతుల లచ్చులు దుర్గి కొమురయ్య బాణాల వీరాచారి గోవిందుల రాజీరు ఎస్ కె కాజా పాషా గూడెల్లి సురేష్ ఏట రమేష్ ఇల్లందుల సంజీవ్ ఊదరి రవీందర్ సుద్దాల సంపత్ సిరిపురం శ్రీనివాస్ ఊదరి రమేష్ బొంతల రమేష్ చొప్పరి సంజీవ్ తాళ్లపల్లి రాజు గౌడ్ ఊదరి రమేష్ కెక్కర్ల సతీష్ ఊదరి కిషన్ గుర్రాల రాయమల్లు కుంట శంకర్ రేగళ్ల రాజేశం అంకతి కుమార్ గుండా శ్రీనివాస్ ఇల్లందుల బాపు పేరం రాజేశం సుద్దాల రాజేష్ గుడిసెల సందీప్ ఊదరి రవి గుండా కుమార్ ఇల్లందుల సతీష్ రావికంటి రాజన్న కైలాస కేదారి కోరకొప్పుల కాశినాదం కందుకూరి నవీన్ రామగిరి రామకృష్ణ సింగరవేణ మల్లయ్య తాళ్లపల్లి అంజయ్య గోగుల శంకర్ మహేష్ మహిళా నేతలు కెక్కేర్ల స్వరూప గుర్రాల శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టోక్యోలో నిధుల కోసం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**
జపాన్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి నిధుల వేట షురూ చేశారు. మారుబేని కంపెనీతో ఫస్ట్ మీటింగ్ సక్సెస్ అయింది. ఫ్యూచర్ సిటీలో 1000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరింది. ఆ ప్రాజెక్టు పూర్తైతే సుమారు 30 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఆ తర్వాత సోనీ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో హాలీవుడ్ తరహాలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ సిటీ నెలకొల్పాలనే తన విజన్‌ను ఆవిష్కరించారుఅటు, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) అత్యున్నత స్థాయి యాజమాన్యంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని కోరింది. మెట్రో రైల్ రెండో దశ పనులకు.. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టుకు.. రీజనల్ రింగ్ రోడ్డు %===% నుంచి అవుటర్ రింగ్ రోడ్డు %ూ==% వరకు ఇంటర్ కనెక్టింగ్ రేడియల్ రోడ్లు వేసేందుకు.. ఇతర మౌలిక వసతుల కల్పనకు.. ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరారు సీఎం రేవంత్‌రెడ్డి. కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా రూ.24 వేల 269 కోట్ల అంచనాలతో చేపడుతున్న మెట్రో రైల్ రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్టుకు అవసరమయ్యే ఖర్చులో 48 శాతం నిధులు.. రూ.11,693 కోట్ల రుణం అందించాలని రిక్వెస్ట్ చేశారు. మెట్రో పనులతో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టునకు.. రేడియల్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని జైకాను అడిగారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ సిటీని టోక్యో, న్యూయార్క్ తరహా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించేలా చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి జైకా మీటింగ్‌లో వివరించారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లుగా మంచి సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా అన్నారు. ఈ మీటింగ్‌లో సీఎంతో పాటు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# కౌతాళంలో కమేల వేలం పాట రద్దు చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**కౌతాళం పంచాయతీలో ఇటీవల నిర్వహించిన కమేలా వేలం పాటను రద్దు చేయాలని ఖురైసి కమ్యూనిటీ సిబ్బంది కోరారు. గురువారం డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కటిక వృత్తి కార్మికులు వాసిమ్, ఖాసీం వలీ, మహబూబ్, ఇబ్రహీం, గౌస్ మొద్దీన్, జాంగిర్ షబ్బీర్ ఖాదర్ బాష మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో లేని నిబంధన కౌతాళం లో ఉండడంపై తమ బాధలను వ్యక్తం చేశారు. చికెన్ అంగడిల పై రుసుం నిబంధన అమలు చేయడంతో నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ తరపున కమేలాకు స్థలం కేటాయించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

# ఈవో బంగ్లాలోకి నాగుపాము పట్టుకోబోతే కాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**టీటీడీ గోశాల వివాదం వేళ ఈవో బంగ్లాలోకి నాగుపాము పట్టుకోబోతే కాటుటీటీడీ గోశాల వివాదం నేపథ్యంలో ఒక్కసారిగా సంచలనం రేపే ఘటన చోటుచేసుకుంది. టీటీడీ ఈవో శ్యామలారావు నివసిస్తున్న బంగ్లాలోకి ఓ నాగుపాము ప్రవేశించింది. పామును పట్టుకొని గోనె సంచిలో వేసే క్రమంలో టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి ఒకరిని కాటేసింది. ఈ ఘటన ఇప్పుడు భక్తుల్లో కలకలం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న గోశాళ వివాదం నేపథ్యంలో నాగుపాము బంగ్లాలోకి రావడం, కాటేయడంపై భక్తులు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

# కేజీహెచ్ లో మంత్రి డోలా తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విశాఖ కేజిహెచ్ లో తనిఖీలు జరిపారు. కె జి హెచ్ లో అన్ని విభాగాలు పరిశీలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆసుపత్రిలోనే మంత్రి పర్యటించారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కేజీహెచ్ లో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం . రూ. 1 కోటి నిధులతో క్యాజువాలిటీ వార్డులో మరమ్మతులు చేస్తున్నాం. కొత్తగా మరో గైనకాలజీ వార్డుకి ప్రతిపాదనలు పంపాం . ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. ఆ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని అన్నారు.

# చర్చి పైనుంచి కిందపడి యువకుడు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**అనంతపురం జిల్లా తాడిపత్రిలోని నందలపాడులో చర్చి పైనుంచి కిందపడి యువకుడు మృతి చెందాడు .తీవ్రగాయాలైన విక్టర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. విక్టర్‌కు మతిస్థిమితం లేదని స్థానికులు అంటున్నారు. పోలీసులు , కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# అంబేద్కర్ విగ్రహం ముందు దళితుల అందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:** యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం శిలాఫలకంపై పేరు చెడుపేయడంతో వివాదాస్పదంగా సంఘటన మారింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. అంబేద్కర్ విగ్రహం శిలాఫలకంపైన ఉన్న మాజీ ఎంపీ నంది ఎల్లయ్య పేరును కనపడకుండా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నంది ఎల్లయ్య పేరును అక్సా బ్లేడ్, రాయితో కొట్టి చెరిపి వేశారని ఆరోపించారు. దళిత సంఘాలు అఖిలపక్ష నేతలంతా ఏకమై ధర్నా చేపట్టారు. దుశ్చర్యకు పాల్పడిన దుండగున్ని వెంటనే అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# 19నుంచి ఎంసెట్ పరీక్షల హాల్ టికెట్స్ డౌన్ లోడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్సెట్-2025 పరీక్ష కు హాల్ టికెట్స్ సంబంధించి తేదీలను ప్రకటించారు అధికారులు. ఈ సారి మొట్టమొదటిసారిగా హాల్ టిక్కెట్ పైన క్యూ ఆర్ కోడ్ తో పరీక్ష కేంద్రానికి సంబంధించిన వివరాలు తో పాటు నేరుగా అక్కడికి వెళ్లి వీలుగా అభివృద్ధి చేసాము అని అన్నారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగానికి సంబంధించి ఈ నెల 19వ తేదీ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వ తేదీ నుండి హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి అని మే 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు పరీక్ష జరగనున్నాయి. రెండు విభాగాలకు సంబంధించి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అదేవి ధంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు రెండు సెషన్స్ లో పరీక్ష నిర్వహిస్తాము అని అన్నారు. ఒక్క నిమిషం పరీక్ష సెంటర్ కి లేట్ వచ్చిన అనుమతి ఇవ్వం అని తేల్చిన చెప్పారు. పరీక్షల కోసం తెలంగాణ వ్యాప్తంగా 16 టెస్ట్ జోన్ ఏర్పాటు చేయడం తో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు లక్షల 19 వేల 420 దరఖాస్తు చేసుకున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

హైదరాబాద్ పెన్ పవర్:సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని యాలూరు సమీపంలో గల కేసీ కెనాల్ కట్ట వద్ద గల దేవస్థానంలో శుక్రవారం జరిగిన వివాహానికి హాజరై అశోక్ కుమార్, వెంకట సుధా నూతన దంపతులను శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం వివాహానికి హాజరై ఆశీర్వదించారు. శిరివెళ్ల గ్రామానికి చెందిన సగ్గేల బాలుడు పద్మావతి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ వెంకట సుధా వివాహం యాలూరు సమీపంలోని కేసీ కెనాల్ కట్టమీద గల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో జరిగింది. ఈ వివాహానికి హాజరై ఆశీర్వదించి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా జీవనం సాగించాలని ఎంపీపీ కోరారు. ఈ వివాహ వేడుకలకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ ఎంపీటీసీలు వార్డు సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఎంపీపీ వెంట ఉన్నారు.

## గుంతా వారి వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

హైదరాబాద్ పెన్ పవర్:తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామానికి చెందిన గుంతా వారి వివాహ వేడుకలకు పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి శుక్రవారం రోజున హాజరయ్యారు. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామం నందు వరుని స్వగృహం నందు నిర్వహించిన గుంతా వారి వివాహ వేడుకలకు మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని గల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కంగ్రాటి శ్రీదేవిను గుంతా లక్ష్మి, గుంత పెద్ద ఆంజనేయులు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు,మాజీ వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతాదేవి లు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు.వివాహ వేడుకలకు హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులను వారు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ మధుసూదన్,మాజీ కేడీసీసీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప,రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి, వాలంటీర్ల విభాగ జిల్లా అధ్యక్షులు శభాష్ పురం హనుమంతు, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి, శ్రీరంగడు,రాతన మోహన్ రెడ్డి, టిఎండి హుస్సేన్,ఎర్రగుడి రామచంద్ర రెడ్డి,కారం భాస్కర్ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

హైదరాబాద్ పెన్ పవర్:చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామం పరిసరాల్లో అహోబిలం రహదారి నందు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గురువారం నాడు గణపతి పూజ కలశపూజ నవగ్రహ పూజ నిర్వహించి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని జలాధివాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం రిటైర్డ్ ఎస్పై నరసయ్య గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారునిర్వహించారు. వేద పండితులు నరసింహ ప్రసాద్ శాస్త్రి హిందూ సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 18 వ తేదీ శు క్రవారం ఉదయం 10 గంటలకు విగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం, కోలాటం వంటి సాంస్కృతి కార్యక్రమాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్లా నాగరాజు కొండారెడ్డి సురేంద్ర శంకరాచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ, రాస్తారోకో

హైదరాబాద్ పెన్ పవర్:కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చినవక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన కౌతాళంలో భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు . శుక్రవారం ప్రత్యేక ప్రార్థన ప్రార్థనల అనంతరం కౌతాళం మండలం అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కౌతాళం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ముస్లిం సోదరులు, వామపక్ష పార్టీలైన సిపిఎం , సిపిఐ , రైతు కూలి సంఘం , ప్రజా సంఘాలైన జై భీమ్ , దళిత సమైఖ్య , ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే పట్టణ పురవీధుల గుండా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం ఖాదర్ లింగస్వామి దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా సాహెబ్ , పీఠాధిపతి ఖాదర్ భాషా సాహెబ్ , అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ , కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ , సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లయ్య , సిపిఐ పార్టీ నాయకులు ఈరన్న , దళిత సమైఖ్య నాయకులు విజయకుమార్ కుమార్ , కౌతాళం మండలం జై భీమ్ అధ్యక్షులు అవతారం , ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి వీరేష్ , జై భీమ్ నాయకులు జైపాల్ , అవాజ్ కమిటీ నాయకులు ఖాజా హుస్సేన్, గౌస్ మహమ్మద్ , మహమ్మద్ ఇషాఖ్, అబ్దుల్ సుఖూర్, అబ్దుల్ సమద్ తదితరు పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం వలన దేశ సమగ్రతకు ఐక్యతకు భంగం వాటికతోందని లౌకికవాదం పూర్తిగా నశిస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరూ దీనిని వ్యతిరేకించాలని అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ పిలుపునిచ్చారు.వక్ఫ్ బోర్డు కమిటీల్లో ముస్లిం



యేతరులను నియమించడానికి చట్టం సవరణ చేయడం ఏమిటని హిందూ దేవాలయాల కమిటీల్లోను రాష్ట్ర కమిటీ లోను ముస్లింలకు, క్రైస్తవులకు , దళితులకు ప్రవేశం కల్పిస్తారని ప్రశ్నించారు. ముఖ్యంగా కేరళ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మాత్రమే దేవాలయాలకు సంబంధించి 13 లక్షల ఎకరాలు భూమి ఉందని వాటి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు కేవలం వక్ఫ్ బోర్డు పరిధిలో దేశవ్యాప్తంగా 9 లక్షల 50 వేల ఎకరాల భూమి ఉందని దానిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కార్పొరేట్ కంపెనీలకు పంచిపెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇలాంటి వాటిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని దేశంలోని లౌకిక వాదులైన హిందువులందరూ కలిసి రావాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనాలని కోరారు. కౌతాళం దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల వరకు దేశంలో ముస్లింలు హిందువులు అన్నదమ్ముల్లా కలిసి కలిసి ఉండే వారిని అయితే నేడు కేంద్ర ప్రభుత్వం అగాధం పెంచిందని ఆరోపించారు.వక్ఫ్ సవరణ చట్టం చేయడం చాలా దారుణం అని దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం దేశంలోనే లౌకికవాదులైన హిందువులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో వాపక్ష పార్టీల నాయకులు దళిత సంఘాల ప్రజా సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కౌతాళం , కోసిగి సీఐలు అశోక్ కుమార్ , మంజునాథ్ ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

హనుమకొండ: పెన్ పవర్: సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ

ఏ వివాదమైనా, %జ% ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్



కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన

చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు మరియు తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్చిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఈగోలు వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని వీటిని సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలోకేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ

చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.